ప్రజాశక్తి
శుక్రవారం 18 నవంబర్ 2022
8 పేజీలు
ఎన్‌టిఆర్
కృష్ణా







ధర్నాలో మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

సిఐటియు రాష్ట్ర నేత సిహెచ్.బాబూరావు **విఎంసి వద్ద కార్మికుల ధర్నా**

ప్రజాశక్తి - విజయవాడ : మునిసిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు హెచ్చరించారు. విజయవాడ నగరపాలక సంస్థ పారిశుధ్యం, మలేరియా విభాగాల్లో పనిచేస్తున్న ఆప్కాస్ కార్మికులందరికీ ఆదివారం ఫుల్ డే సెలవుగా ప్రకటించాలని కోరుతూ మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం విఎంసి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. నగరంలోని ఆయా ప్రాంతాల నుంచి పారిశుధ్య కార్మికులు పెద్దఎత్తున ధర్నాకు హాజరయ్యారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, పని భారం తగ్గించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మికులు నినాదాలు చేశారు. ధర్నా అనంతరం నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సిఎంఒహెచ్ డాక్టర్ పి రత్నావళికి నేతలు వినతిపత్రం అందజేశారు. న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ హామీనిచ్చారు. ధర్నాలో బాబూరావు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం, నగరపాలక సంస్థ విఫలమయ్యాయన్నారు. మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని ఒకవైపు పొడుగుతూనే మరోవైపు వారిని వేధింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పారిశుధ్య నిర్వహణలో నగరపాలక సంస్థకు అవార్డులను సాధించి పెట్టిన కార్మికులను ప్రోత్సహించాల్సింది పోయి, వేధించటం, వారిని నేరస్తులుగా చూడటం తగదన్నారు. కార్మికుల వేతనాల్లోంచి వసూలు చేస్తున్న పిఎఫ్, ఇఎస్ఐ మొత్తాలను సైతం ఆయా శాఖలకు సక్రమంగా జమ

(మిగతా 6లో)

కష్టాల్లో కౌలు రైతు

- అరకొరగా సిసిఆర్‌సి కార్డులు
- బ్యాంకుల రుణాలకు కొర్రీ
- తెగుళ్లు, భారీ వర్షాలతో నష్టాలపాలు
- అక్కరకు రాని బీమా, రైతు భరోసా



ప్రజాశక్తి - వీరులపాడు

ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తున్న కౌలు రైతుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 2019లో తీసుకు వచ్చిన కౌలు రైతు చట్టం కౌలు రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తోంది. ఈకారణంగానే కౌలు రైతుల్లో నాలుగో వంతు మందికి మాత్రమే సిసిఆర్‌సిలు అందాయి. పంట రుణాలు, ప్రభుత్వ రాయితీలు, ప్రకృతి వైపరీత్యాలకు పంటలు నష్టపోయిన సందర్భంలో పరిహారం, బీమా తదితరాలు అందక తీవ్రంగా నష్టపోతున్నారు. చివరకు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

సంగం మందికే సిసిఆర్‌సి కార్డులు

ఎన్టీఆర్ జిల్లాలో సుమారు 60 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. కౌలు వ్యవసాయం చేస్తూ పత్తి, మిర్చి, పసుపు వంటి పంటలను పండిస్తున్నారు. ఇలాంటి వాణిజ్య పంటలకు ఎకరానికి రూ.20 వేల నుండి రూ.40వేల వరకు ముందస్తుగానే కౌలు చెల్లిస్తున్నారు. ఆతర్వాత పంట సాగుకు పెట్టుబడి షరామామూలే. ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడంతో పెట్టుబడి కూడా పెరిగిపోయింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పంట సాగుదారుల హక్కు చట్టం-2019 కౌలు రైతులకు గుదిబండగా మారింది. భూ యజమాని ఆమోదంతోనే పంట ధృవీకరణ హక్కు పత్రం (క్రాప్ కల్టివేషన్ రైట్ కార్డు - సిసిఆర్‌సి) మంజూరు చేయాలనే నిబంధన వారిని ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈనిబంధనతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ కార్డుల ఆధారంగానే వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి సాయమైనా లభించేది. ప్రభుత్వ నిబంధనతో అత్యధిక మంది కౌలు రైతులు గుర్తింపు కార్డులకు నోచుకోవడంలేదు. ఎన్టీఆర్ జిల్లాలో కేవలం 33,098 మంది కౌలు రైతులకు మాత్రమే కార్డులు

(మిగతా 6లో)

నేడు ఎపి కౌలు రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా 3వ మహాసభను విజయవంతం చేయండి



సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చనుమోలు సైదులు, మువ్వల సీతారామిరెడ్డి



జిల్లాలోని కౌలు రైతుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు ఈనెల 18వ తేదీన వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలోని వినయ్ కాన్వెంట్ ఆవరణలో కౌలు రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా 3వ మహాసభ నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముమ్వల సీతారామిరెడ్డి, చనుమోలు సైదులు తెలిపారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు పాల్గొంటారని వారు తెలిపారు సుమారు 100 మంది వరకు హాజరయ్యే ఈ మహాసభను విజయవంతం చేయాలని కౌలు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్ కర్తవ్యాన్ని నిర్దేశించుకుంటామని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి మద్దతు ధర

పౌర సరఫరాల కమిషనర్ అరుణ్ కుమార్



పునాదిపాడులో ఆర్‌బికెను పరిశీలిస్తున్న కమిషనర్ అరుణ్‌కుమార్

ప్రజాశక్తి - పెనమలూరు : జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్ అన్నారు. గురువారం కంకిపాడు మండలం పునాదిపాడులో రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలులో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో ఈసారి ప్రభుత్వం రైతుల నుండి నేరుగా ధాన్యం సేకరించి కనీసం మద్దతు ధర రైతుకు దక్కాలనే ఆలోచనతో ప్రభుత్వం ప్రొక్యూర్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో మిల్లర్ల పెత్తనం ఎక్కువగా ఉండేదని, రైతుకు దక్కాల్సిన మద్దతు ధర ప్రయోజనం మిల్లర్లు, దళారీలు కొంతవరకు పొందేవారని, దీనివల్ల రైతులు నష్టపోయేవారని అన్నారు. దీనిని గమనించిన ప్రభుత్వం ప్రొక్యూర్మెంట్‌లో కొన్ని మార్పులు చేసిందన్నారు. కోతలు పూర్తి కాగానే రైతులు శాంపిల్స్ 17 తేమ శాతం ఉంది మిగతా పారామీటర్ లిమిట్స్ ప్రకారం ఉంటే ఆర్బీకే సిబ్బంది సంచులు, హమాలీ రవాణా సౌకర్యం కల్పించి నేరుగా రైతు పొలం నుండి ధాన్యం మిల్లులకు పంపుతామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధరకు లేదా ఆశించిన ధరకు ఎవరికైనా విక్రయించుకోవచ్చని, కానీ మద్దతు ధర రానపుడు ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుందని అన్నారు. జిల్లాలో 316 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని జిల్లా జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ కమిషనర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డియం శ్రీధర్, డిఎస్ఓ పార్వతి, కంకిపాడు తహశీల్దారు సతీష్, జడ్పిటిసి బాకీ కోటేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, పునాదిపాడు సర్పంచ్ మునిబోయిన కోటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి కిరణ్ పాల్గొన్నారు.

విత్తనాలకు డిమాండ్

- అర్‌బికెల్లో లభించని మినుములు
- అరకొరగానే ఎపి సీడ్స్ విత్తనాలు



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

విత్తనాల కోసం రైతన్నకు కష్టాలు తప్పడం లేదు. రబీ సీజన్‌లో అత్యధిక విస్తీర్ణంలో సాగయ్యే మినుము పంటకు అవసరమైన విత్తనాలు రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకె)ల్లో తగినన్ని అందుబాటులో లేవు. రాయితీ విత్తనాలు అరకొరగానే ఉండటంతో రైతులు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో మార్కెట్‌లో వీటి ధరలు అమాంతం పెరిగిపోయాయి.

కృష్ణాజిల్లాలో వరి కోతలు వేగం పుంజుకుంటున్నాయి. వరి మాగాణుల్లో రబీ సీజన్‌లో రెండో పంటగా మినుము, పెసర సాగు చేస్తారు. వరి కోతకు రెండు నుంచి నాలుగు రోజులు ముందుగా ఎకరానికి 16 కిలోల వరకు అపరాల విత్తనాలు వెదజల్లుతారు. జిల్లాలో 3 లక్షల 91 వేల 135 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగవ్వగా, రబీలో 3 లక్షల 25 వేల ఎకరాల విస్తీర్ణంలో అపరాలు సాగు చేస్తారని వ్యవసాయశాఖ అంచనా. మొత్తం విస్తీర్ణానికి 52 వేల క్వింటాళ్ల మినుము విత్తనాలు అవసరం. కానీ ఎపి సీడ్స్ రాయితీ విత్తనాలు రైతులకు స్వల్పంగానే అందుబాటులోకి వచ్చాయి. 752 ఎల్‌బిజి మినుము విత్తనాలు 6,355 క్వింటాళ్లు, 104 టిబిపి 170 క్వింటాళ్లు, పెసర మరో 50 క్వింటాళ్ల చొప్పున మొత్తం 6,575 క్వింటాళ్లు మాత్రమే ఉన్నాయి. ఎపి సీడ్స్ మినుము విత్తనాలకు క్వింటాలు (100 కిలోలు)కు రూ. 11,350గా ధర నిర్ణయించగా, రాయితీ రూ.3,405లు ఇస్తోంది. క్వింటా రూ.7,945కు రైతులకు అందిస్తోంది. క్వింటా పెసరకు రూ.11,540లుగా ధర నిర్ణయించింది. రూ.3,462 రాయితీగా నిర్ణయించింది. రైతులకు రూ.8078కు విక్రయిస్తోంది. సర్టిఫైడ్ అయిన ఎపి సీడ్స్ విత్తనాలు నాణ్యత కలిగి ఉంటాయి. ఈ కర్షక్ యాప్‌లో ముందస్తుగా నమోదు చేసుకుని ఇండెంట్ పెట్టిన వారికే విత్తనాలు సరఫరా చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికి జిల్లాలోని సగం మండలాల్లో ఈ కర్షక్ యాప్‌లో అపరాలు ఆప్షన్ కనిపించడం లేదు. దీంతో రైతులు ప్రయివేటు వ్యాపారుల వద్ద కొనుగోలు చేస్తున్నారు.

నాణ్యత నిల్

ఎపి సీడ్స్‌వి సర్టిఫైడ్ విత్తనాలు ఉంటాయి. విత్తనాలు పుచ్చుపట్టకుండా సంస్థ జాగ్రత్తలు తీసుకుంటుంది. ప్రయివేటు వ్యాపారులు దీనికి భిన్నంగా సర్టిఫైడ్ సీడ్స్ కన్నా రైతుల నుంచి కొనుగోలు చేసిన విత్తనాలను విక్రయిస్తున్నారు. క్వింటాకు రూ.7,500కు రైతుల నుంచి కొనుగోలు చేసి రూ.10 వేలకు విక్రయిస్తున్నారు. అధిక ధరకు విత్తనాలు కొనుగోలు చేసినా నాణ్యత లేకపోవడంతో మొలక శాతం తగ్గుతోందని రైతులు వాపోతున్నారు. దిగుబడులపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

చైతన్య స్కూల్ విద్యార్థులకు పతకాలు



ప్రజాశక్తి-నందిగామ : మాస్టర్ కేశవ కరాటీ అకాడమీ వారు ఈ నెల 13న 2వ ఇంటర్నేషనల్ ఛాంపియనషిప్ పోటీలు హైదరాబాద్‌లో కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక నందిగామ శ్రీ చైతన్య విద్యార్థులు వివిధ విభాగాలలో ప్రతిభను కనబరచి పతకాలు సాధించారు. జూనియర్ కలర్ బెల్ట్ సింగల్ కటార్ విభాగంలో, ఎల్లో బెల్ట్ సింగిల్ కటార్ లో జాన్ ఆక్స్ ప్రథమ స్థానంలో , లలిత్ అవినాష్ ద్వితీయ స్థానం, యాదిత్య తతీయ స్థానంలో నిలిచారు. గ్రీన్ బెల్ట్ సింగిల్ కటార్ విభాగంలో గగన్ సాయి ప్రథమ స్థానంలో, ఎల్ మణికంఠ ద్వితీయ స్థానంలో నిలిచారు. బ్లూ బెల్ట్ సింగిల్ కటార్ విభాగంలో సాత్విక్ ప్రథమ స్థానంలో, విజ్ఞాన్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఎల్లో బెల్ట్ టీమ్ కటార్ విభాగంలో నాగేంద్ర, నిఖిల్ వర్ధన్, హర్షిత్ విక్రమ్ ద్వితీయ స్థానం సాధిం చారు. సీనియర్ బ్రౌన్ బెల్ట్ బాలికల విభాగంలో వెపన్స్ సింగిల్ ఈవెంట్ లో జానకీ దేవి ద్వితీయ స్థానం సాధించారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైజ్డ్ కేశవ్ గౌడా , సినీనటుడు సుమన్ చేతుల మీదుగా బహుమతులు అంద జేశారు. విద్యార్థులను శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ గుత్తా ప్రదీప్, ఆర్.ఐ వినోద్, ఎ.జి. ఎమ్. మురళీకృష్ణ , డీన్. రవి అభినందించారు.

అనాసాగరంలో ఇసుక అక్రమ రవాణా

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణ శివారు అనాసాగరంలో రాత్రిళ్ళు ఇసుక అక్రమ రవాణా యధేశచ్ఛగా సాగుతుందని గ్రామ స్తులు ఆరోపి స్తున్నారు. రోడ్డు పనులకు, నాడు-నేడు పనులకు మూడు ట్రిప్పుల పేరుతో అనుమతులు తీసుకుని , ట్రాక్టర్ల ద్వారా వందలాది ట్రిప్పులు తోలుతున్నారు.గత పదిహేను రోజుల నుండి ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్ల ద్వారా వందలాది ట్రిప్పులు తోలుతున్నారు. హనుమంతుపాలెం గ్రామంలో ఒక నాయకుడు ఇంటి నిర్మాణం కు 50 ట్రిప్పులు ఇసుక ట్రాక్టర్ల ద్వారా తోలినట్టు సమాచారం. అదే మునగచర్ల గ్రామానికి కూడా ఇసుక అక్రమ రవాణా యధేశచ్ఛగా సాగుతుందని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇసుక అక్రమ రవాణా యధేశచ్ఛగా సాగుతున్నా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి

'గడపగడపకూ మనప్రభుత్వం'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని 29వ వార్డు అయ్యప్ప నగర్‌లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాల పథకాలు ప్రతి కుటుంబంలో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని తూచా తప్పకుండా కరోనా కష్టకాలంలో ఏ ఒక్క పథకాన్ని ఆపకుండా నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోనే జమ చేస్తున్నారని తెలిపారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజి, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన మాడుగుల సురేష్



ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యదర్శి మాడుగుల సురేష్ గురువారం జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుని ఉండవల్లిలో నివా సంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నవంబర్ 1 వ తేదీన పట్టణంలో సామూహిక గృహప్రవేశంలో సంద ర్భంగా 25 వ వార్డు కౌన్సిలర్ భర్త చేసిన దాడిని నారా లోకేష్ బాబుకు తెలియజేయగా ఈ దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ప్రజాశక్తి-తిరువూరు

జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి అండర్ 14 కబడ్డీ ఎంపిక పోటీలు జరిగాయి. తిరువురు మండలం మల్లేల నన్నక నరేంద్ర ధనలక్ష్మి మెమో రియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినులు వేము శ్రీలత, బాణా వతు శ్రీదేవిలు ఈ పోటీల్లో ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీధర్ తెలిపారు. కోకిలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి గద్దలసిద్దు అండర్ 17 వి భాగంలో, 9వ తరగతి విద్యార్థి చింతి రాల సుమంత్ అండర్14 విభాగం ఖో ఖో పోటీలో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీ లకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుప్తా చెప్పారు. తిరువూ రు శ్రీనిధి స్కూల్ నుండి 8వ తరగతి విద్యార్థి ఎం.జోష్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంక టనారాయణ తెలిపారు.

నాడు-నేడు పనుల పరిశీలన



ప్రజాశక్తి-జగ్గయ్యపేట : స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను చొరవతో మండలంలోని వేదాద్రి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నాడు నేడు 48 లక్షల నిధులతో నిర్మాణ దశలో ఉన్న పనులను గురువారం గ్రామ పంచాయతీ సర్పంచ్ గుడారు పేరయ్య, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, ఎక్స్ జెడ్పిటిసి చల్ల దుర్గా వైకుంఠరావు పరిశీలించారు. గ్రామంలో పాత బొడ్రాయి ఎదురుగా మాత్మ గాంధీ జాతియ ఉపాధి పథకం ద్వారా మంజూరైన 17 లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణం, ఎస్టీ ఏరియాలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 28 లక్షల రూపాయలతో త్వరలో బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని వారు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పులి శ్రీనివాసరావు, పంచాయతీ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ మూడవతు రాజ, ఉప సర్పంచ్ గుగులోతు బోజ్యా నాయక్, సచివాలయం సెక్రటరీ శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంద్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

'అమ్రిత సాయి'లో క్యాంపస్ ఎంపికలు

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రముఖ ఐటి కంపెనీ టెక్ మహీంద్రాలో ఉద్యోగాలు సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె. రామ్మోహన రావు గురువారం తెలిపారు. కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు ఇటీవల కళాశాలలో చదువుతున్న బి టెక్, ఫైనల్ ఇయర్ సీయస్ఈ, ఈసిఈ విద్యార్థులకు రాత పరీక్ష , గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్ పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహిం చారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను కంపెనీ తరుపున సాఫ్ట్ వేర్ ఇంజనీర్స్ గా ఎంపిక చేసి 3.65 లక్షల వార్షిక వేతనం నిర్ణయించి వారికి నియామక ఉత్తర్వులు అందజేశారన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ఎంపికైన విద్యార్థులను గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె . రామ్మోహన రావు , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ , ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ పి. చిరంజీవి అయా విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

రఘునందన్‌కు సన్మానం

ప్రజాశక్తి-తిరువూరు : యాభైఐదవ గ్రంథాలయ వారోత్సవా లు సందర్భంగా నూజివీడు గ్రంథాల యంలో జరిగిన సాహిత్య కార్యక్రమంలో తిరువూరు రచయితల సంఘం అ ధ్యక్షులు రేపాక రఘునందన్ ను క ష్ణా జిల్లా గ్రంథాలయ చైర్మన్ తిమ్మరప ల్లి బసవపూర్ణమ్మ ఘనంగా సన్మానించారు. ప్రతిజ్ఞ రచయిత పైడి మర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను తెలుగు, హిందీ భాషల్లో పుస్తకాలుగా రచించడమేకాకుండా ఆయనపై ప్రత్యే క పోస్టల్ కవరు విడుదలకు రఘునం దన్ కషి అభినందనీ యమని ఆమె కొనియాడారు. ఈసందర్భంగా నూజి వీడు గ్రంథాలయానికి చైర్మన్ చేతుల మీదు గా రఘునందన్ రచించిన పైడి మర్రి జీవిత చరిత్ర పుస్తకాలను అంద జేశారు.

అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-చందర్లపాడు : మండలంలోని తుర్లపాడు,కొత్త కంచల గ్రామాలలోని మండల పరిషత్ పాఠశాలలలో 24 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి , మౌలిక వసతులు కల్పనకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ఆయా పాఠశాల ల్లోని విద్యార్థులతో మాట్లాడుతూ వారికి అందిస్తున్న బోధన విధానంపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాంది పలికారని అన్నారు. ఎంపీపీ వేల్పుల యేసమ్మ, గ్రామ సర్పంచ్ వేల్పుల జయమ్మ, నాయకులు పెరమసాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సినీనటుడు కృష్ణకు ఘన నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : తెలుగు చలనచిత్ర సూపర్ స్టార్ నటశేఖర్ ఘంటమనేని కృష్ణ మతి పట్ల శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను గురువారం శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగానికి సూపర్ స్టార్ కృష్ణ మరణం తీరని లోటని, తోటి నటీనటులకు నిర్మాతలకు చేయూతనం దిస్తూ చలనచిత్ర రంగా అభివద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఉదయభాను సూపర్ స్టార్ కృష్ణ తో తనకున్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు 'ఈనాడు' చిత్రంలో తను కూడా కొంత సేపు నటించానని తెలియజేశారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వర రావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

అడవిని తలపిస్తున్న ఐతవరం జడ్‌పి పాఠశాల

- భయాందోళనల్లో విద్యార్థులు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలం ఐతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిచ్చి మొక్కలు పెరిగి అడవిలా మారింది. బాత్ రూమ్లు చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి అడవిలా ఉంది. గత వారం రోజులుగా పాఠశాల శానిటేషన్ చేయకపోవటంతో దుర్గంధ వాసనతో విద్యార్థులు ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ పాఠశాలకు సుమారు కోటి యాభై లక్షల రూపాయల వరకు నాడు-నేడు నిధులు రెండోదశ నిధులు మంజూరు అయిన పనులు మందకోడిగా సాగుతున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీర్ఘకాల సెలవుపై విదేశాలకు వెళ్ళటంతో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు తీసుకున్నారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యుల మధ్య సమన్వయం లోపించటంతో పదవ తరగతి విద్యార్థులూ సైతం విద్యలో వెనుకబడుతున్నారు. గత ఏడాది 400కు పైగా విద్యార్థులు ఉంటే ఈ ఏడాది విద్యా ర్థుల సంఖ్యా తక్కువగా ఉంది. పలువురు విద్యార్థులు టిసిలు తీసుకోని బయట పాఠశాలలకు తరలిపోతున్నారు. ఈ పాఠశాలలో పిచ్చి మొక్కలు పెరిగి అడవిలా తలపిస్తుండటంతో పాములు, జెర్రిపోతులు తిరుగుతుండటంతో విద్యార్థులు భయాందోళనకు గురై పాఠశాలకు సెలవులు పెడుతున్నారు. జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉండటంతో ఇద్దరు శానిటేషన్ సిబ్బంది ఉండాలి. కాని ఈ పాఠశాలలో 300 లోపు మాత్రమే విద్యార్థులు ఉండటంతో ఒకరికి మాత్రమే శానిటేషన్ జీతం ఇస్తున్నారు. పాఠశాలలో 18 గదులు , సుమారు రెండు యకరాల విస్తీర్ణం ఉండటంతో ఒక శానిటేషన్ వర్కర్ పాఠశాల ఊడవటం కష్టసాధ్యంగా మారింది. దీంతో పాఠశాలలో పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగి పోయి వికతంగా పాఠశాల దర్శనం ఇస్తున్నది.

పాఠశాలలో శానిటేషన్ మెరుగు పర్చాలి : ఎస్ఎఫ్ఐ

ఐతవరం జిల్లా పరిషత్ పాఠశాల లో పిచ్చి మొక్కలు తొలగించి పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపి నాయిక్ డిమాండ్ చేశారు. పాఠశాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు తొలగించి పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శానిటేషన్ సిబ్బందిని పెంచాలని, బాధ్యాతారహితంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



పాఠశాలలో దట్టంగా పెరిగి పోయిన పిచ్చి మొక్కలు



ఆటస్థలాలు లీజుకివ్వడం దారుణం : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ క్రీడ మైదానాలను, స్టేడియాలను, ఇండోర్ స్టేడియాలను, స్విమ్మింగ్ పూల్, జేమ్ సెంటర్లను పే అండ్ ప్లే పేరుతో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ప్రైవేటు కాంట్రాక్టర్లకు లీజుకు ఇచ్చే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఎస్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ స్టేడియాలను పే టు ప్లే పేరుతో ప్రైవేటు కాంట్రాక్టర్లకు లీజుకు ఇచ్చి ఆదాయం రాబట్టాలని చూడడం అన్యాయం అని, దీనికి సంబంధించిన టెండర్లు కూడా అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. దీని వలన క్రీడాకారుల పై సభ్యత్వం ఫీజు, నెలనెలా ఫీజు, సామగ్రి, చార్జీల భారం, వసతి భారం పడుతుందని దీనిని భాతర ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర,జిల్లా కమిటీ క్రీడాకురుల పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తుం దన్నారు. ఇప్పటికే క్రీడాకారులు, క్రీడా అభిమానులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ లేఖలు సైతం రాశారని అయిన శాప్ నుంచి మాత్రం ఎటువంటి. స్పందన లేదన్నారు. కరోనా తర్వాత ఇప్పుడిప్పుడే క్రీడాకారులు క్రీడామైదానాలకు వస్తున్నారని అసలే క్రీడల్లో మనం వెనుకబడి వున్నామని ఈ నిర్ణయం వల్ల ఇటు పేద క్రీడాకారులు క్రీడలకు దూరం అవుతారన్నారు. దీనివల్ల అటు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టా దిగజారు తుందన్నారు. క్రీడలను క్రీడారులను ప్రోత్సహించి ఉచిత శిక్షణ ఇవ్వాల్సిన ప్రభుత్వం ఆటస్థలాలను ఇలా ప్రైవేటు వ్యక్తులు లీజుకి ఇవ్వడం చాలా దారుణం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కు బడ్జెట్లో నిధులు కేటాయించి క్రీడా అభివద్ధి చేయాలి. పే టు ప్లే విధానాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారీలో డి వై ఎఫ్ ఐ,స్థానిక నాయకులు, వై.రాము, కె.విజయ్ కుమార్, బి.బెన్ని, వినయ్, సిహెచ్ ,శ్రీనివాస్ లు ఉన్నారు.



వినతిపత్రం అందిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు



27న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : అంతర్జాతీయ సేవా సంస్థ లయన్స్ క్లబ్ ఆఫ్ మచిలీపట్నం,విజయవాడ పళ్లెం పెద్దేశ్వర రావు హార్ట్ కేర్ సెంటర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 27 ఆదివారం ఎల్.ఐ.సి ఎదురుగా గల హిందూ కాలేజీ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక జగన్నాధపురం లో లంకిశెట్టి కార్యాలయంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, పళ్లెం పెద్దేశ్వర రావు ఆస్పటల్ సిబ్బంది సమక్షంలో కష్ణా జిల్లా లయన్స్ కోఆర్డినేటర్ లంకిశెట్టి బాలాజీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు గుండె సమస్యలు, ఈ.సీ.జీ, ఏకో, బీపీ, షుగర్, నరములకు సంబంధించిన వ్యాధులు, కిడ్నీలకు సంబంధించిన వ్యాధులు అన్ని రకాల జనరల్ వ్యాధులు మరియు కంటికి సంబంధించిన వ్యాధులు ఉచితంగా పరీక్షించి అవసరమైన వారికి మందులు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ గోరంట్ల ప్రసాద్, పళ్లెం పెద్దేశ్వరావు ఆస్పత్రి అడ్మిన్ బి. రవికుమార్, పళ్లెం నరసింహారావు, శ్రీకాంత్, రూపేష్, దుర్గారావు, అజయ్, సాంబశివరావు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో అవినీతిపై విచారణకు వినతి

ప్రజాశక్తి-కోడూరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ జరిపి అందుకు కారణం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు మండల పరిషత్ అభివద్ధి అధికారి నాగ రేవతికి వినతి పత్రాన్ని అందజేశారు. కోడూరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో గత రెండేళ్లలో 45 లక్షల రూపాయలు పైగా అవినీతి జరిగిందని స్వయంగా ఆ శాఖ ఉన్నతాధికారులే ధ్రువీకరించారన్నారు. కోడూరు మండలంలో జగనన్న లేఔట్ల మెరక పనులు, గ్రావెల్ రోడ్డు నిర్మించకుండానే నిర్మించినట్లు అధికారులు బిల్లులు తీసుకున్నట్లు బహిరంగ విచారణలో అధికారులే చెప్పారని, రహదారు ఇరువైపుల మొక్కలు నాటకుండా నాటినట్లు బిల్లులు పెట్టి సంగతి కూడా ధ్రువీకరించారని అన్నారు. ఉపాధి హామీలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, దీనికి కారణం వారిపై కఠిన చర్యలు చర్యలు తీసుకుంటామని గ్రామ సభ లో ప్రకటించారని, అయితే గ్రామసభ పూర్తయి నేటికీ పది రోజులు గడుస్తున్నా కూడా అవినీతి పాల్పడిన వారిపై నేటి వరకు ఏ విధమైన చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టలంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు ,పార్టీ సీనియర్ నాయకులు ఉల్లి శేషగిరిరావు, కోట రాంబాబు , కురాకుల చంద్రశేఖర రావు, బడే వెంకటేశ్వరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి బాసు శివప్రసాద్ ,పిట్టలంక గ్రామ ఉపసర్పంచ్ భావిశెట్టి ప్రభాకర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు జరుగు అది నారాయణరావు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న జనసేన నాయకులు

విద్యార్థులతో నాడు-నేడు పనులు చేయిస్తే చర్యలు


ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా)

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విధ్యార్థిని, విద్యార్థులతో నాడు నేడు పనులు స్వచ్ఛందంగా కానీ లేదా ఇతర కారణముల వలన కానీ చేయించరాదని పాఠశాల విద్య కాకినాడ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డి.మధుసూధనరావు ప్రకటనలో తెలిపారు. నిభందనలు ఉల్లంఘించి ఎవరైనా అట్టి పనులు చేయించిన వారిపై శాఖపరమైన క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించాలి సూచించారు.

నవరత్నాల ద్వారా సంక్షేమాభివృద్ధికి బాటలు

- మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-గూడూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమాభివద్ధికి కషి చేస్తున్నారని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు.గురువారం ఆయన గూడూరు మండలం, ఆకులమన్నాడు గ్రామంలో కొనసాగింపుగా రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులు పొందిన ఆయా పథకాల లబ్ధిని వారికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుటుంబాలు అభివద్ధి చెందితే సమాజం అభివద్ధి చెందుతుందన్న సత్యాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత కాలంలో ఎన్నడూ లేనివిధంగా కుటుంబ అభివద్ధికి అవసరమైన నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అందుకు వాలంటీరు, సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి పక్షపాతం చూపకుండా పథకాలను అందిస్తున్నారని కొనియాడారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు గ్రామ సచివాలయాలకు ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండల జెడ్పిటీసి వేముల సురేష్ రంగబాబు, గూడూరు ఎంపిపి సంగా మధుసూదనరావు, ఆకులమన్నాడు ఎంపీటీసీ కోళ్ల లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకట కృష్ణారావు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న మంత్రి జోగి రమేష్

వైద్య ఆరోగ్య శాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వారి ఆదేశానుసారం రెండు కేటగిరీలకు ఎనస్తీషియా టెక్నీషియన్ మూడు పోస్టులు, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఒక పోస్ట్‌కు సంబంధించిన ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయుటకు కష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో నాలుగు పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీతా బాయి తెలిపారు. వీటిలో (ఫిజికల్ హ్యాండీక్యాప్డ్, విజువల్ హ్యాండీక్యాప్డ్,) నోటిఫికేషన్, దరఖాస్తు ఫారంను కష్ణా డాట్ ఎన్ఐసి డాట్ ఇన్‌లో ఉంచామన్నారు. పూర్తిచేసిన దరఖాస్తును ఈ నెల 19 తేది సాయంత్రం 5 గంటలలోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం మచిలీపట్నం నందు అందజేయాలన్నారు.



మినీ బస్సు తాళాలు అందిస్తున్న దృశ్యం

పాఠశాలకు మినీ బస్ బహూకరణ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వందశాతం నిధి ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎల్ఐసి ఆఫ్ ఇండియా సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ కె క్యామ్యుల్ రాజ్ తెలిపారు. ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ద్వారా హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి దివ్యాంగుల పాఠశాలకు 18 లక్షల మినీ బస్సును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల అవసరాల నిమిత్తం మినీ వ్యాన్ అందజేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మచిలీపట్నం డివిజన్ ఎస్‌డిఎం. కె పి. రామకష్ణ మాట్లాడుతూ మచిలీపట్నం డివిజన్లో అనేక సేవా సంస్థలకు ఆర్థిక సహకారంతోపాటు ఉత్తమ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా మచిలీపట్నం డివిజన్లో 2 రెండు కోట్లు విలువచేసే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ (పర్సనల్) కె.కెమ్యూల్ రాజు, .సీనియర్ డివిజనల్ మేనేజర్ కేపి రామకష్ణ, సేల్స్ మేనేజర్ లక్ష్మణ రావు, ఆశ జ్యోతి ఫౌండర్ మరీదు వెంకట స్వామి, మాధవిలత పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-పెనమలూరు : పోరంకిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ అధికారి పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పెనమలూరులో కొత్తగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ కొరకు విద్యుత్ లైన్లు ఏర్పాటు నిమిత్తమ్ కారణ పెనమలూరు సెక్షన్ పరిధిలోని పోరంకిలో ఉన్న సాలిపేట, పద్మావతి గార్డెన్స్ ఫేజ్ -1, ఫేజ్-2 ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గనున్నట్లు పేర్కొన్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి-ఘంటసాల

మండల పరిధిలోని మల్లాయి చిట్టూరు గ్రామంలోని శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరునికి గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్త సమాజం ఆధ్వర్యంలో సుమారు 500 మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి

జగనన్న కాలనీ ఇళ్లను వేగవంతం చేయాలని ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి అన్నారు. గురువారం పెదపారుపూడి సర్పంచి సప్పిడి సమీరా అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ 2023- 24 ఆర్థిక సంవత్సరానికి పనులను గుర్తించి ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఎం నాగిరెడ్డి, హౌసింగ్ ఏఈ మల్లికార్జునరావు, వైస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, ఏపీవో నత్త స్ఫూరి తదితరులు పాల్గొన్నారు.





రమేష్ ఆస్పత్రిలో 'టావి' చికిత్స విజయవంతం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: రమేష్ ఆసుపత్రిలో అత్యంత క్లిష్టమైన ట్రాన్స్ క్యాథటర్ అయోటిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ (టావి) శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు చీఫ్ కార్డియాలజిస్టు డాక్టర్ పోతినేని రమేష్‌బాబు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 69 సంవత్సరాల వయసు గల మహిళలకు 2019లో హైదరాబాద్‌లో శస్త్ర చికిత్స ద్వారా అయోటిక్ వాల్వ్ మార్పిడి జరిగిందన్నారు. ఊపిరి తీసుకోవడం క్లిష్టతరమైన స్థితిలో ఆ మహిళను కుటుంబ సభ్యులు తమ వద్దకు తీసకువచ్చారన్నారు. శస్త్ర కిత్స ద్వారా అమర్చిన వాల్వ్ బాగా సన్నబడిపోవడం వల్ల ఇబ్బందిపడుతున్నట్లు గుర్తించామన్నారు. మరలా వాల్వ్ మార్పిడి అత్యంత క్లిష్టతరమైన ప్రక్రియ అన్నారు. తనతో పాటు డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో శస్త్రచికిత్సకు ఖచ్చితమైన ప్రత్యామ్నాయంగా ఇన్వేజివ్ విధానంలో వాల్వ్ మార్పిడి చికిత్సను సూచించి టావి విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. 62 సంవత్సరాలు వయసు 115 కిలోలు బరువు కలిగిన మరో మహిళకు టావి విధానంలో వాల్వ్ మార్పిడి చికిత్సను నిర్వహించినట్లు తెలిపారు. రమేష్ హాస్పటల్స్‌లో ఇప్పటివరకు ఎనిమిది టావి కేసులు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా కెరోటిడ్ రక్తనాళాల ద్వారా వాల్వ్‌ను అమర్చామని, ఇప్పుడు వాల్వ్ ఇన్ వాల్వ్ కేసును విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో రమేష్ హాస్పటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పావులూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు చేయాలని యుటిఎఫ్ సంతకాల సేకరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య తెలిపారు. సంతకాల సేకరణ కార్యక్రమాన్ని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదించిన జిపిఎస్‌ని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల వ్యవహారంలో ప్రభుత్వ మొండివైఖరిని ఖండించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయకపోతే ఈ ప్రభుత్వం ఉద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 2019లో ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి నేడు కనీసం చర్చలు జరపకపోవటాన్ని ఖండించారు. ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య మాట్లాడుతూ పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర ఎడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్ మల్లేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.లీల, విజయవాడ సిటీ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల నాయకులు బోల్లా వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, ఎ.హక్ తదితరులు పాల్గొన్నారు.



వెహికల్ డిపో కార్మికుల మెరుపు ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వెహికల్ డిపోలోని డ్రైవర్లు, క్లీనర్లు గురువారం మెరుపు ధర్నా నిర్వహించారు. వెహికల్ డిపో మోటార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులు రోడ్డుపై బైటాయించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వెహికల్ డిపోలో పని చేస్తున్న డ్రైవర్లు, క్లీనర్లు, మెకానిక్‌లు నిత్యం సమస్యలతో సతమతమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పలుసార్లు వినతిపత్రాలు అందజేసినా ఫలితం ఉండటం లేదన్నారు. పని భారంతో పాటు అధికారుల వేధింపులు, వేతనాలు మంజూరు కాకపోవడం, కనీస వసతులు లేక కార్మికులు అష్టకష్టాలు పడాల్సి వస్తోందన్నారు. మంచినీరు, మరుగుదొడ్డి, విశ్రాంతి గది కూడా లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మునిసిపల్ కార్మికులకు దుస్తులిచ్చిన అధికారులు డ్రైవర్లు, క్లీనర్లకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. నెల మొత్తం విధులు నిర్వహించినా రెండు, మూడు రోజులు పనిలోకి రానట్లుగా ఫేస్ రీడింగ్ అటెండెన్స్ సరిగా పడటం లేదని, దీని వల్ల కార్మికులు నష్టపోతున్నందున ఆధార్ అటెండెన్స్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బి నాగేశ్వరరావు, కోశాధికార్శి వీరబాబు, కార్మికులు పాల్గొన్నారు.



కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం : సిఐటియు



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఎ.కొండూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తోన్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం సిఐటియు ఎ.కొండూరు మండల 5వ మహాసభ పంబి వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగింది. మహాసభలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఠా, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. అనంతరం ఎ.కొండూరు మండల సిఐటియు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.పద్మ, కార్యదర్శిగా జెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా బి.లక్ష్మి, ఉపాధ్యక్షులుగా కె.దుర్గలతో సహా 15 మందితో నూతన కమిటీ ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పానెం ఆనందరావు, రైతు నాయకులు ఎస్.రామకృష్ణరెడ్డి, డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎ.కొండూరు విద్యార్థులు

ప్రజాశక్తి-ఎ.కొండూరు: డిసెంబర్ 28న జమ్మూ కాశ్మీర్ జరిగే జాతీయస్థాయి స్కై మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఏ కొండూరు కస్తూరిబా గాంధీ బాలికలు (క్రీడాకారుణులు) ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎస్ కె మీరున్నిస్సా బేగం మరియు ఎన్టీఆర్ జిల్లా స్కై స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ జాయింట్ సెక్రెటరీ కె మమత (ఏఎన్ఎం) తెలిపారు శుక్రవారం వీరు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన కోనసీమ జిల్లా రావులపాలెంలో రాష్ట్ర స్థాయి స్కై మార్షల్ ఆర్ట్స్ వివిధ విభాగాలలో క్రీడా పోటీలు జరిగాయని ఆ పోటీలకు ఏ కొండూరు కస్తూరిబా గాంధీ విద్యాలయం నుండి 22 మంది క్రీడాకారిణులను పోటీలకు పంపడం జరిగిందని అన్నారు . ఈ పోటీలలో మార్షల్ ఆర్ట్స్ విభాగంలో ఏ శైలజ ,టి నాగ పద్మ, బి బాల శ్రీ, వి నిర్మల, కె త్రివేణి,లు బంగారు పతకాలు సాధించినట్లు అలానే మిగిలిన వారు ఏడు సిల్వర్ పతకాలు సాధించారని అన్నారు. మిగిలిన వారు వివిధ విభాగాలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు పొందినట్లు తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ విభాగంలో బంగారు పతకాలు సాధించిన వారిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా క్రీడా పోటీలలో ప్రతిభ కనపరిచి పతకాలు సాధించిన వారిని ప్రిన్సిపల్ తో పాటు విద్యాలయ బోధనా సిబ్బంది అభినందించారు.



నిబంధనలు అతిక్రమించే స్కానింగ్ కేంద్రాలపై చర్యలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: స్కానింగ్ కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించి, నిబంధనలను అతిక్రమించే స్కానింగ్ కేంద్రాలపై కేసుల నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు వైద్యాధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షల నిషేధిత చట్టం అమలుపై జిల్లా స్థాయి మల్టీమెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ అడ్వైజరీ కమిటి సమావేశం గురువారం నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా, ప్రోత్సహించినా నేరంగా పరిగణించాలన్నారు. వైద్యాధికారులు స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. జిల్లాలో 252 స్కానింగ్ సెంటర్లు నమోదు అయ్యాయన్నారు. జిల్లా స్థాయి మల్టీమెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ అడ్వైజరీ కమిటి సభ్యులు మెట్రోపాలిటిన్ సెషన్స్ జడ్జి, ఎసిబి జడ్జి జస్టిస్ వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ల రెన్యూవల్, కొత్త రిజిస్ట్రేషన్లు, మాడిఫికేషన్లకు వచ్చిన ధరఖాస్తులలో సమర్పించే ధృవపత్రాలలో కాల పరిమితిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులను మంజూరు చేయాలన్నారు. కొత్త రిజిస్ట్రేషన్లకు సంబంధించి 8 కేంద్రాలకు, రెన్యూవల్‌కు సంబంధించి 6 కేంద్రాలకు, మాడిఫికేషన్‌కు సంబంధించి 20 కేంద్రాలకు అనుమతులను కమిటీ అమోదించింది. సమావేశంలో అడిషనల్ సిపి పి.వెంకటరత్నం, డియంహెచ్‌వో డా. యం సుహాసిని, డిస్ట్రిక్ టిబి ఆఫీసర్ ఎస్ పద్మావతి, డిపియంవో డా. పి నవీన్, వాసవ్య మహిళ మండలి సెక్రటరి జి. రేష్మి, తదితరులు ఉన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి

సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

ప్రజాశక్తి-విజయవాడరూరల్: కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చట్టపరమైన హక్కులు సాధన కోసం, ఎన్నికల సందర్భంగా సిఎం ఇచ్చిన హామీల అమలు కోసం ఐక్య ఉద్యమానికి కార్మికులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గొల్లపూడిలోని జగజ్జీవన్‌రామ్ కళ్యాణ మండపంలో సిఐటియు విజయవాడ రూరల్ గొల్లపూడి ఏరియా కమిటీ 5వ మహాసభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై యుద్ధం చేస్తున్నాయన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు లేబర్ కోడ్స్ తెచ్చారన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ, పియఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగులందరికీ టైం స్కేల్ అమలు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ సంక్షేమ బోర్డును అమలు చేయాలన్నారు. సంక్షేమ బోర్డును కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడాలన్నారు. అనంతరం నూతన ప్రధాన కార్యదర్శిగా తాళ్లూరి నరసింహారావు, ఉపాధ్యక్షుడుగా ఇ.రవళి, హేమ్లానాయక్, కోశాధికారిగా పి.అనీల్‌కుమార్, ఇశ్రాయేలు, కార్యదర్శిగా విజయలీలతో పాటు మరో 9 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.



ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో గృహ నిర్మాణాలు వేగవంతం చేయటానికి ప్రతి శనివారం హౌసింగ్ డేగా పాటించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవలకు సంబంధించి పెండింగ్ సత్వరమే పరిష్కరించాలని కోరారు. అమరావతి సచివాలయం నుండి గురువారం జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి స్పందన అర్జీలు, సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు, గృహ నిర్మాణం, రీ సర్వే, ఎనిమీయా, ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండి విసిలో కలెక్టర్ పాల్గొని జిల్లాలో స్పందన అర్జీల పరిష్కారం, గృహ నిర్మాణ ప్రగతి తదితర అంశాల పురోగతి కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన జగనన్న లే అవుట్లో పేదలందరికీ గృహాలు పథకం క్రింద జిల్లాలో గృహనిర్మాణం వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 94,256 గృహాలు మంజూరు చేయగా 6,532 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. 75 వేలకు పైగా గృహాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. జిల్లాలో సుమారు లబ్దిదారుల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు రుణాలు రూ.35 వేలు మంజూరు చేయించామన్నారు. పిఎం గ్రామీణ్ పథకం క్రింద మంజూరైన 8,589 గృహాలకుగాను 5 వేలు రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయన్నారు. జిల్లాలో జగనన్న లే అవుట్లలో పూర్తి అయిన 6,532 గృహాల్లో 2,150కు విద్యుత్, 2,164కు త్రాగునీటి సరఫరా కల్పించామన్నారు. జగనన్న కాలనీల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ బిల్లుల నిమిత్తం రూ.32 కోట్లకుపైగా, మెరక పనులకు సంబంధించిన రూ.5.21 కోట్ల బిల్లులు క్లియర్ చేసినట్లు తెలిపారు. బేస్మెంట్ లెవల్ ఆపై నిర్మాణ స్థాయిలో ఉన్న గహాలన్ని డిశంబర్ నాటికి పూర్తి చేయాలని, పిఎంఎవై గ్రామీణ్ క్రింద ఈ నెలాఖరులోగా అన్ని గ్రౌండింగ్ కావాలని అధికారులకు సూచించారు. పిడి డ్వామా జి.వి. సూర్యనారాయణ, డిఆర్ డిఎ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, ఐసిడిఎస్. పిడి ఎస్. సువర్ణ. పంచాయతీరాజ్ ఎస్ఇ వీరాస్వామి, డిఎఒ నాగేశ్వరనాయక్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, ఎడి సర్వే గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ ట్రయల్ రన్

ప్రజాశక్తి-చల్లపల్లి

ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం చేపట్టినట్లు మండల వైద్యాధికారిణి డాక్టర్ కేవీ పద్మావతి తెలిపారు.



చల్లపల్లి ఒకటో నెంబర్ సచివాలయంలో పరిధిలోని ఫ్యామిలీ ఫిజీషియన్ ట్రయల్ రన్ గురువారం నిర్వహించారు. డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, అనారోగ్యంగా ఉన్నట్లు అనుమానం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ ఉచితంగా మందులను సైతం పంపిణీ చేస్తోందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-నాగాయలంక

నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామ సచివాలయం పరిధిలో పాత ఉపకాలి గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఇంటింటికి వెళ్లి వారికీ చేకూరిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలిపారు. సంగమేశ్వరం సచివాలయం పరిధిలో 276 గృహాలను సందర్శించి ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ నియామకానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ఎపి ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ జి.విజయలక్ష్మి తెలిపారు. ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ప్రోసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ (పిఎంఎఫ్ఎంఇ) క్రింద జిల్లా, ప్రాంతీయ స్థాయిలో డిఆర్‌పిలను నియమిస్తున్నామని పేర్కొన్నారు. చిన్న తరహా పరిశ్రమల యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి ఔత్సాహికులకు అవగాహన కల్పించడం, మైక్రో ఫుడ్ ప్రోసెసింగ్ సంస్థలకు మార్గదర్శకం చేసి వారికి బ్యాంకు రుణాలు మంజూరు అయ్యే విధంగా తోడ్పడటం, శిక్షణా ఏజెన్సీల సమన్వయంతో లబ్దిదారులను సమీకరించి శిక్షణ అందించడంలో డిఆర్పి ముఖ్యపాత్ర వహిస్తారని తెలిపారు. ఏదైనా డిగ్రీ లేదా ఫుడ్ ప్రోసెసింగ్ కోర్సు, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఎంబిఎ వంటి కోర్సులు చేసి అసక్తిగల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా తమ దరఖాస్తులను edkri.apfps@gmail.com మెయిల్‌కు పంపించాలని కోరారు. మరిన్ని వివరాల కోసం చరవాణి: 7995009907లో సంప్రదించాలని కోరారు.


పేదలకు దుప్పట్లను పంపిణీచేస్తున్న ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మచిలీపట్నంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యుజెఎఫ్) మచిలీపట్నం శాఖ అధ్వర్యంలో నగరంలో ఫుట్ పాత్, రోడ్డుకు ఇరువైపులా జీవనం సాగిస్తున్న యాచకులు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సుమారు 30 మంది యాచకులకు తమ సొంత ఖర్చుతో దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ పాత్రికేయులు, ఏపిడబ్ల్యుజెఎఫ్ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుత చలికాలంలో చలికి అల్లాడిపోతున్న పేదలకు ఊలు దుప్పట్లు కొంత ఉపశమనం కల్గిస్తాయన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు ఎం ఏ కౌసర్, ఉపాధ్యక్షులు కురేటి సతీష్, సోభిల శశి భూషణ్, కార్యదర్శి షేక్ షరీఫ్, ఉపకార్యదర్శి బి శంకర్, ట్రెజరర్ సామా సునీల్, జిల్లా నాయకులు, ప్రత్యేక అహ్వానితులు కొడాలి శ్రీను, కె జాకబ్, డి యస్ ఆర్ వి ప్రసాద్, సభ్యులు షేక్ హసన్, పి ఫణి కిరణ్, ఎం ఫణి మాధవ్, షేక్ నాగూర్ సుభాని, వి సాయి, ఎం అనిల్ బాబు, ఓ జాన్, విజయ కుమారి, ఎం సువర్ణ బాబు పాల్గొన్నారు.

లెప్రసీపై అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి

లెప్రసీ లక్షణాలు కనపడిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని మండల లెప్రసీ నోడల్ పర్సన్ తోట సుధాకర్ సూచించారు. జాతీయ కుష్ఠ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం లక్ష్మీపురం పంచాయతీ శివరామ దుర్గాపురం ఎంపీయూపీ స్కూల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ శరీరంపై స్పర్శ లేని, రాగి రంగు మచ్చలు, పొడలు, లావుగా మారిన నరాలు, కాళ్ళు చేతుల కండరాల బలహీనత ఉంటే పీ.హెచ్.సీలో సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వైద్య సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు

వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-పెనమలూరు

గ్రామ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఒ సునీత శర్మ తెలిపారు. పెనమలూరు మండలంలో 6, చోడవరం 1, పెదపులిపాక 2, గంగూరు 3, వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీలో 42 ఖాళీలు కానూరు - 7, తాడిగడప - 11, యనమలకుదురు - 16, పోరంకి - 8) భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 24న అభ్యర్థులకు ఇంటర్యూ నిర్వహించి నియామక పత్రాలను మంజూరు చేస్తామని సునీత శర్మ తెలిపారు.

నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం

మండల విద్యాశాఖ అధికారి బి. శ్రీనివాస్ గొల్లనపల్లి కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీయస్ బీబీగూడెం మెయిన్, ఎంపీపీస్ చిక్కవరం పాఠశాలలను గురువారం సందర్శించారు. నిర్మాణ పనులను పర్యవేక్షించారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. వారిలోని విద్యా సామర్థ్యాలను పరిశీలించి అనేక సలహాలు ఇచ్చారు. టీచింగ్ నోట్స్, డెయిరీలను అందరూ ప్రతి రోజు రాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సీఆర్పీ కాంద్రు మోహనరావు, ఎంపీపీస్ బీబీగూడెం హెచ్ఎం వేమూరి లక్ష్మి, ఎంపీపీస్ చిక్కవరం హెచ్ఎం పద్మజరాణి, చిక్కవరం పేరెంట్స్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

సాంకేతిక పరిజ్ఞాన నైపుణ్యాలను విద్యార్థులు మెరుగుపరచుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ జివి ఎస్ఎన్ఆర్ వి ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ప్రముఖ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి విభాగ వారి అనుసంధానంతో ఇసిఇ విభాగ నేతృత్వంలో ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్


ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ప్రసాద్

పేరిట సాంకేతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంకేతిక నమూనాల ప్రదర్శనను ఫైనల్ ఇయర్ ఇసిఇ విద్యార్థులు నిర్వహించగా ఈ సాంకేతిక నమూనాల ప్రదర్శనను ఏ ఏ ఎన్ ఎం అండ్ వివిఆర్ ఎస్ ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ అనుబంధ సంస్థలైన హై స్కూల్, పాలిటెక్నిక్, ఇసిఇ విభాగపు విద్యార్థులు ప్రదర్శించి నూతన ఆవిష్కరణ గురించి అవగాహన చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞాన నైపుణ్యాల మెరుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ బి కరుణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి కోదండ రామారావు, డాక్టర్ ఎం ఆర్ సిహెచ్ శాస్త్రి, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ వై రామకృష్ణ, కోఆర్డినేటర్ ఎన్ సాంబమూర్తి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-కోడూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15న గుడివాడలో జరిగిన సీనియర్ కబడ్డీ అండర్-17 బాలికల విభాగంలో బి.గంగాభవాని, అండర్-14 బాలికల విభాగంలో



కె.ప్రసన్న సరస్వతి ఎంపికయ్యారు. 16న ఖోఖో విభాగంలో అండర్-17 బాలికల విభాగంలో బి.గంగాభవాని, అండర్-14 బాలికల విభాగంలో పి.మదుప్రియ, బి.దివ్య రాష్ట్ర స్థాయిలో ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపరెడ్డి పిచ్చియ్య తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు, వారికి శిక్షణ ఇచ్చిన పి.డి బి.పి.ఎల్ ప్రసాద్‌ని తోటి ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సిహెచ్ రాంబాబు అభినందించారు.

ఉపాధి పనులపై గ్రామసభ

ప్రజాశక్తి-కోడూరు

2023-24 ఆర్థిక సంవత్సరానికి పనులను గుర్తించి ప్రణాళిక తయారు చేయడంపై గ్రామీణ ఉపాధి హామీ పథకంకోడూరు మండలం శాఖ ఆధ్వర్యంలో విశ్వనాథపల్లి సచివాలయం వద్ద గురువారం గ్రామ సభ నిర్వహించారు. పలువురు గ్రామస్తులు గ్రామంలోని మంచినీటి చెరువు మరమ్మతులు, వరి పొలాల్లో బోర్లు సరి చేయడం లాంటి పనులు చేపట్టాలని కోరారు. కోడూరు ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి మాట్లాడుతూ రాబోయే ఆర్థిక సంవత్సరంలో మంచినీటి చెరువు సంపూర్తిగా మరమ్మతులు చేసి రైతులు అడిగిన ప్రతి బోదు పనులు, వరి పొలాలు సాగు చేసుకోవడానికి చెరువులు త్రవ్వడం లాంటి పనులన్నీ జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కొపనాతి శేషుబాబు, కొండవీటి వెంకట నారాయణరావు, టెక్నికల్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెంకటరమణకుమారి

'ఠాగూర్'లో వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ ఠాగూర్ స్మారక గ్రంధాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. 6వ తరగతి నుంచి డిగ్రీ విద్యార్థుల వరకు పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు బి.సుభా ప్రారంభించారు. ఆ కళాశాల అధ్యాపకులు దిల్షాద్, డి.యుగంధర్, లైబ్రేరియన్ టి.సాగర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈపోటీల జూనియర్స్ విభాగంలో కె. వినితా, కె.కీర్తన, డి.తను శ్రీ, సీనియర్స్ విభాగంలో డి.మొబీనా, పి.,నీలారాణి-పి.మానస, పి.లావణ్య గెలుపొందారు. అనంతరం మానవ హక్కులు, దిశ చట్టం, సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు జరిగాయి. మానవహక్కుల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బొడ్డపాటి దాసు, హైకోర్టు న్యాయవాది బరిగే అయ్యప్ప, గ్రేడ్-2 గ్రంధాలయ అధికారి రామచంద్రుడు, గ్రేడ్ -3 గ్రంథ పాలకులు డి.రమేష్, వై.ధనలక్ష్మి, కే.రాంబాబు పాల్గొన్నారు.





పార్కును పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పక్కన కమిషనర్ స్వప్నిల్ దినకర్

మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దండి

రాజీవ్‌గాంధీ పార్కు సందర్శనలో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : సందర్శకులను మరింత ఆహ్లాదపరిచేలా రాజీవ్‌గాంధీ పార్కును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఆధునీకరించిన రాజీవ్‌గాంధీ పార్కును గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుద్కర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. నగరంలోని ప్రధాన పర్యాటక కేంద్రంగా తొమ్మిది ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న పార్క్ ఇటీవల సరికొత్త హంగులతో సందర్శకులకు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ఇంకా జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పార్కులోని బయో డైవర్సిటీ మ్యూజియం, బోన్సాయ్ గార్డెన్, ఫౌంటైన్, స్కేటింగ్ రింగ్, అందమైన పూల మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అడిషనల్ కమీషనర్ సత్యవతి, విఎంసి ఉద్యాన శాఖ సహాయసంచాలకులు శ్రీనివాస్, పార్కు ఇఇ ఎఎస్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

కష్టాల్లో కౌలు రైతులు

మంజూరయ్యాయి.

అందని పంట రుణాలు

డీజిల్, పెట్రోలు, ఎరువులు, పురుగు మందుల ధరలు ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిపోయాయి. పంటల పెట్టుబడికి బ్యాంకుల నుంచి పంట రుణాలు అందుతాయని ఆశిస్తున్న కౌలు రైతులకు నిరాశే ఎదురవుతోంది. కౌలు రైతుల్లో అత్యధికులు ప్రయివేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని పంటలు సాగుచేయాల్సిన పరిస్థితి. సిసిఆర్‌సి కార్డులు మంజూరైన కౌలు రైతులకు కూడా పంట రుణాలు అందడం లేదు.

భూ యజమాని పేర్లతోనే ఈ క్రాప్

కొన్నిచోట్ల కౌలు రైతులకు బదులు భూ యజమానులే ఈ క్రాప్ నమోదు చేసుకోవడంతో ప్రభుత్వం ఇచ్చే పంటల బీమా పరిహారం కూడా బాధిత కౌలు రైతులకు దక్కడంలేదు. పంటల బీమా పరిహారం విషయంలో కౌలు రైతులను భూ యజమానులు ఇబ్బంది పెడుతున్నారు. పండించిన పంటలను ప్రభుత్వ సేకరణ కేంద్రాల్లో అమ్ముకోవాలన్నా, ప్రకృతి వైపరీత్యాల్లో నష్టపోయిన రైతులకు పరిహారం, బీమా మంజూరుకు కావాలన్నా ఈ క్రాప్ తప్పనిసరి చేసింది. సిసిఆర్‌సి లేదనే కారణంతో ఎక్కువ మంది కౌలు రైతులను ఈ క్రాప్‌లో నమోదు చేయలేదు. భూ యజమాని పేర్లనే నమోదు చేశారు. దీంతో కౌలు రైతులు ప్రయివేటు వ్యాపారులకు అడిగిన ధరకు పంటలు అమ్ముకోవాల్సి వస్తోంది. పంటలు నష్టపోయినా కనీసం పరిహారం అందక కౌలు రైతులు అప్పులఊబిలో కూరుకుపోతున్నారు.

తెగుళ్ల బెడద, భారీ వర్షాలతో నష్టం

గత రెండేళ్ల నుండి కౌలు రైతులు ప్రకతి వైపరీత్యాల కారణంగా తీవ్రంగా నష్టపోయారు. పంటలు సరిగా పండలేదు. గత సంవత్సరం మిర్చి, పత్తి పంటలను సాగు చేసిన కౌలు రైతులను తెగుళ్లు ముంచివేశాయి. గత సంవత్సరం మిర్చికి ఎర్రనల్లి, తామర పురుగు సోకడంతో పంట తుడిచిపెట్టుకుపోయింది. దీంతో లక్షలాది రూపాయలు నష్టపోయారు. ఈ సంవత్సరం కూడా భారీ వర్షాల వల్ల నష్టాల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి నెలకొంది. మొక్కలు నాటిన నాటి నుండే ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు మిర్చి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేశాయి. మిర్చి సాగుకు ఎకరానికి లక్ష రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారు. కొన్ని ప్రాంతాల్లో సాగుచేసిన మిర్చి పైరుకు బొబ్బర తెగులు, తెల్లదోమ సోకి ఎన్ని క్రిమిసంహారక మందులు కొట్టినా నివారణ కాలేదు. కొన్నిచోట్ల కుళ్ల తెగులు సోకింది. ఈ నేపథ్యంలో వ్యవసాయం ఎలా చేయాలో తెలియడం లేదని కౌలు రైతులు వాపోతున్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

చేయడం లేదని విమర్శించారు. ఇంజనీరింగ్, పార్కులు తదితర విభాగాల్లో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుండా వివక్ష ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. కనీసం కార్మికులకు ఆదివారం పూర్తి సెలవు కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. చెత్త సేకరణ వాహనంలో 800 కిలోల చెత్త సేకరణ జరిగే కార్మికులను పనిలోనే ఉంచడం దారుణమన్నారు. కుంటి సాకులతో కార్మికులపై భారీ శిక్షలు వేస్తున్నారని అన్నారు. వారం పది రోజులపాటు పని చేయించుకుని వేతనం ఇవ్వకుండా శిక్షిస్తున్నారన్నారు. సోమవారం సెలవు పెడితే మరో రెండు రోజులు వేతనం చెల్లించబోమని బెదిరిస్తుండటం దారుణమన్నారు. కార్మికులకు పక్కా గహాలు ఇస్తామని మాట ఇచ్చి ఒక్కరికీ కూడా ఇప్పటివరకు ఇల్లు ఇవ్వలేదని అన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా, వారిని వేధిస్తున్నారని అన్నారు. 120 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులు చనిపోయిన, రిటైరైన వారి కుటుంబ సభ్యులకు ఆప్కాస్ ద్వారా తిరిగి పనిలో తీసుకోకుండా కాలయాపన చేస్తుండటం శోచనీయమన్నారు. పని భారంమోపి కార్మికులను వేధిస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో సిపిఎం కార్పొరేటర్, సిఐటియు పశ్చిమ సిటీ ప్రధాన కార్యదర్శి బోయి సత్యబాబు, యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జ్యోతిబసు, ఎం డేవిడ్, నాయకులు స్టీఫెన్ బాబు, టి ప్రవీణ్, టి మార్తమ్మ, వి. సాంబులు తదితరులు పాల్గొన్నారు



విఎంసి క్లాస్-4 అసోసియేషన్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ ఆఫీసు సబార్డినేట్స్ (క్లాస్-4) అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా శీలం కరుణ, మాడుగుల నీలమ్మ ఎన్నికయ్యారు. కోశాధికారిగా తాడిశెట్టి నాగరాజు, వైస్ ప్రెసిడెంట్‌గా గంజి సతీష్ బాబు, జాయింట్ సెక్రటరీగా బెవర వరలక్ష్మితోపాటు మరో ఆరుగురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లగా ఎన్నికయ్యారు.

రెడ్‌క్రాస్ సొసైటీకి రూ.50 వేలు సాయం

ప్రజాశక్తి-విజయవాడ : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి సహకారం అందించేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపు మేరకు ఏపి హౌసింగ్ కార్పొరేషన్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, ఉద్యోగులు స్పందించి రూ.59,200లను గురువారం అందజేశారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లాలోని అన్ని మండలాల్లో గురువారంనాడు ఘనంగా జరిగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై సందేశాలు ఇస్తున్నారు. విద్యార్థినీ విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొంటున్నారు. పెదపారుపూడి : గ్రంథాలయలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. వరుణ్ కుమార్ అన్నారు. గురువారం ద్వితీయ శ్రేణి యలమర్రు గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. క్విజ్ విజేతలుగా ఏ.పూజిత, జ్ఞాన శ్రీ, ఉమామహేశ్వరి, సింధు సుభాష్ నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సత్యనారాయణ, పి.అంబేద్కర్, వి.సాంబశివరావు, గ్రంథాలయ అధికారిణి జే.విజయలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పెదపారుపూడి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి ఎంవీఎస్ లక్ష్మి, మాధవీలత,దంతనాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. పెనమలూరు : ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అభిరుచిగా అలవర్చుకోవాలని ఏపి లైబ్రెరీ అసోసియేషన్ కార్యదర్శి రావి శారద అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం పివీపి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నత విద్యలో గ్రంథాలయ పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ప్రముఖ ఉపన్యాసకులు పి. ప్రదీప్, కళాశాల ప్రిన్సిపాల్ కె. శివాజీ బాబు, గ్రంథాలయ పాలకులు ముత్యాల వెంకటేశ్వర్, అధ్యాపకులు రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు. **హనుమాన్‌జంక్షన్ :** స్థానిక గ్రంథాలయంలో హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారం రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో విజేతలైన విద్యార్థులకు ఈనెల 20వ తేదీ బహుమతులు అందిస్తామని గ్రంథపాలకుడు ఎస్ రహీం, సుబ్రహ్మణ్యం లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ పండిట్ ఝాన్సీ, తెలుగు పండిట్ పీ భాగ్యలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి** : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం విద్యార్థిని విద్యార్థు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మదర్ తెరిసా, సన్ ఫ్లవర్ పాఠశాల ఎస్ ఆర్ ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వేమూరు శ్రీనివాసరావు, కోశాధికారి సిహెచ్ తాతారావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి కందుల గణేష్ కుమార్ పర్యవేక్షించారు. **మోపిదేవి :** మోపిదేవి శాఖా గ్రంథాలయంలో నాలుగో రోజైన గురువారం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బొందల పాటి సుబ్బారావు మాట్లాడారు. ప్రముఖ కవులైన వేటూరి సుందర రామ్మూర్తి, సుచర్ల దక్షిణామూర్తి,పెదప్రోలు గ్రామానికి చెందిన కాసుల పురుషోత్తమ కవి తదితర ప్రముఖుల జీవిత విశేషాలు, వారి రచనల ప్రాముఖ్యత తదితర విషయాలపై ప్రసంగించారు. లైబ్రరీ అధికారి కె సుధీర్ కుమార్ మాట్లాడారు. విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు కంఠంనేని కుటుంబరావు, కర్లంపూడి ఆదిశేషు,రావి రామయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. **గన్నవరం :** 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం గన్నవరం కమిటీ అధ్యక్షులైన నర్రా సీతా రామారావు సభకు అధ్యక్షతన వహించారు. లెక్చరర్ శాయోజీరావు పాల్గొన్నారు.

'ఆర్‌బికెలలో రైతులకు పూర్తి సేవలు'

ప్రజాశక్తి-పమిడిముక్కల

గ్రామాల్లో ఏర్పాటుచేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందుబాటులో ఉన్నాయని అగినపర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) అధ్యక్షులు అక్కినేని సతీష్



సహకార వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అన్నారు. పమిడిముక్కల మండలంలోని అగినపర్రు పిఏసిఎస్‌లో 69వ సహకార వార్షికోత్సవాల్లో భాగంగా సహకార జెండాను గుడివాడ కోఆపరేటివ్ సొసైటీస్ డివిజనల్ మేనేజర్ విజయలక్ష్మి ఆవిష్కరించారు. రాష్ట్ర సహకార సంఘం విద్యాధికారి రంగరాజు మాట్లాడుతూ సహకార బ్యాంకుల ద్వారా అన్ని తరగతుల వారికి సేవలను అందిస్తున్నామని వివరించారు. రుణాలు మంజూరుచేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్, గ్రామ సర్పంచ్ కోట మణిరాజ్, సెక్రెటరీ సుబ్బారావు, బొబ్బా శ్రీనివాసరావు, వీరంకిలాకు కెడిసిసి బ్యాంక్ నుంచి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

ఇంకా పదవిపై వ్యామోహం పోలేదా? : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

దివి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కాలం ముగిసి ఆరు నెలలు పూర్తి కావస్తున్నా మాజీ చైర్మన్‌కి మాత్రం ఆ కుర్చీ వదలకుండా తిష్ట వేసుకున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదవీ వ్యామోహం ఎలాంటిదో ఈ సంఘటన చూస్తే ఆవనిగడ్డ నియోజకవర్గ ప్రజలందరికీ అర్థమవుతుందన్నారు. గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఓసి జనరల్ కేటగిరికి కేటాయించగా ప్రస్తుతం ఆ పదవి ఎస్సీ కేటగిరీకి కేటాయించబడిందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే వారి భజన బృందం మాత్రం ఈ విషయం బయటకు రానివ్వకుండా తొక్కిపెట్టి మాజీ చైర్మన్ కొనసాగించాలని



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రయత్నం చేస్తున్నారన్నారు. పదవీకాలం ముగిసిన ఈనెల 19వ తేదీన అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశానికి సైతం మాజీ చైర్మన్‌ని ప్రస్తుత చైర్మన్గా కార్యక్రమానికి రావలసిందిగా ఇన్చార్జి ఎంపీడీవో అధికారిక పిలుపునివ్వడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ఎస్సిలకు ఇప్పటికైనా కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, మండలి రామ్మోహనరావు, బచ్చు రఘునాథ్, ఘంటసాల రాజమోహనరావు, శ్రీనివాసరావు, కౌతవరపు వెంకటేశ్వరరావు, కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

దివి ఎఎంసి చైర్మన్‌గా కొక్కిలిగడ్డ : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ

దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కోడూరు మండలం పిట్టల్లంక గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కొక్కిలిగడ్డ




మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

వెంకటేశ్వరరావు పేరును ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. గురువారం వైసిపి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆరు నెలల క్రితమే ఎఎంసి చైర్మన్ల పదవీకాలం ముగిసిందన్నారు. ఈ పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేయడంలో ఆలస్యమైందన్నారు. టిడిపి వారు ఏదో జరిగిపోయినట్లు దీక్షలు చేస్తామంటూ ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఇది సిగ్గుచేటైన విషయమన్నారు. గతంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఎమ్మెల్యేగా ఉండగా ఐదు సంవత్సరాల కాలం పాటు దివి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఏ ఒక్కరికి ఇవ్వకుండా ఖాళీగా ఉంచిన విషయాన్ని గుర్తించాలని కోరారు. అప్పట్లో ఆపార్టీ కోసం పనిచేసిన వారు సేవలందించిన వారు ఎంతో మంది ఉండగా ఏ ఒక్కరికి పదవి ఇవ్వకపోతే ఎవరైనా మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఇప్పుడు ఏదో జరిగిపోతున్నట్లు హడావుడి చేస్తున్నారని నిలదీశారు. కోడూరు మండలం పిట్టలంక గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు పేరును ప్రతిపాదిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మరో 15 మంది కార్యవర్గ సభ్యులను కూడా ఎంపిక చేయాల్సివుండటంతో ఈ పక్రియ కొంత ఆలస్యమైందన్నారు. కొడాలి ఎఎంసి చైర్మన్ పదవి ఓసి జనరల్ కు కేటాయించగా ఆ కమిటీ నియామక ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదన్నారు. టిడిపి నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తూ ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా మాట్లాడుతున్నారన్నారు. బుద్ధ ప్రసాద్ ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు మాట్లాడుతున్నారన్నారు. ఆయన చేత కూడా అబద్ధాలు చెప్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కడవకొల్లు నరసింహారావు, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, అవనిగడ్డ ఉపసర్పంచ్ గాజుల జయ గోపాల్, మండల పార్టీ కన్వీనర్ రేపల్లి శ్రీనివాసరావు, శ్రీలంకమ్మ అమ్మవారి టెంపుల్ చైర్మన్ చింతలపూడి బాలు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలుకుర్తి పథ్వి రాజు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి లక్ష విరాళం

ప్రజాశక్తి-మోపిదేవి.

మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర



విరాళాన్ని అందజేస్తున్న కొండపల్లి సాహితి

స్వామి వారి నిత్యాన్నదానానికి హైదరాబాద్ వాస్తవ్యులు కొండపల్లి సాహితి లక్ష రూపాయలు విరాళంగా గురువారం ఆలయ పర్యవేక్షకులు బొప్పన సత్యనారాయణకు అందజేశారు. విరాళం మొత్తానికి ఆలయ రశీదును సూపరింటెండెంట్ బి.సత్యనారాయణ దాతకు అందజేశారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత: ఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ పి.జాషువా అన్నారు. పోలీసుశాఖలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్, యువ సబ్ ఇన్‌స్పెక్టర్లు గురువారం మచిలీపట్నంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా ఎస్‌పిని కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుస్టేషన్ నిర్వహణ, సమాచార సేకరణ, సిబ్బంది సంక్షేమం, పోలీసుశాఖ ప్రతిష్ట పెంపొందించేలా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజా సమస్యలను తెలుసుకునే క్రమంలో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని కోరారు.



మచిలీపట్నంలో ఎస్‌పి పి.జాషువాను మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్‌స్పెక్టర్



మాట్లాడుతున్న సిఐ నూకరాజు

మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్టూడెంట్స్ ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.శాంతకుమారి అధ్యక్షత వహించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జి.నూకరాజు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ వీర కుమారి ప్రతిజ్ఞ చేయించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ డి రాజ్యలక్ష్మి, కంప్యూటర్ అధ్యాపకులు పి.అరుణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

ప్రజాశక్తి-పమిడిముక్కల

అందరికీ వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమాన్ని చేపట్టిందని మేడూరు గ్రామ సర్పంచ్ గొరికిపూడి స్వర్ణలత అన్నారు. పమిడిముక్కల మండలంలోని మేడూరు పంచాయతీ వద్ద 104 ద్వారా వైద్య సేవలను అందించారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పద్మజ వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 104 డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ 67 రకాల జబ్బులకు వైద్య సేవలను అందిస్తున్నామని వివరించారు. ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది కృష్ణవేణి, దేవ కమలం, రమ్య, శిరీష, బుజ్జి బాబు, సుబ్బారావు, పిహెచ్ఎన్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంపును ప్రారంభిస్తున్న స్వర్ణలత

క్రీడా మైదానాలతో వ్యాపారం తగదు

డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న

ప్రజాశక్తి-విజయవాడ: క్రీడా మైదానాలను, స్టేడియాలను పే అండ్ ప్లే పేరుతో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ప్రైవేటు కాంట్రాక్టర్లకు లీజుకిచ్చే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న హెచ్చరించారు. క్రీడా మైదానాలను, ఇండోర్ స్టేడియాలను లీజుకిచ్చే నిర్ణయానికి వ్యతిరేకంగా డివైఎఫ్ఐ విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో క్రీడాకారులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా, క్రీడా మైదానాలతో వ్యాపారం చేస్తుందని విమర్శించారు. యువతీ యువకులు, విద్యార్థులు వివిధ ఆటలు అడుకునేందుకు సరైన క్రీడామైదానాలు ఉండటం లేదని, అనేక మైదానాలు కబ్జాలకు గురవుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్టేడియాలను పే టు ప్లే పేరుతో అడ్మిషన్ 300 నుంచి సంవత్సరం సభ్యత్వం రూ.5 వేల వరకు వసూలు చేయడం దుర్మార్గమైన విధానమన్నారు. దీనివలన క్రీడాకారులపై సభ్యత ఫీజు, నెలనెలా ఫీజు, సామాగ్రి చార్జీల భారం, వసతి భారం పడనుందన్నారు. ఇప్పటికే క్రీడాకారులు, క్రీడా అభిమానులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ లేఖలు సైతం రాస్తున్నా ప్రభుత్వం, శాప్ స్పందించే పరిస్థితుల్లో లేవన్నారు. కరోనా తర్వాత ఇప్పుడిప్పుడే క్రీడాకారులు క్రీడా మైదానాలకు వస్తున్నారని, అసలే క్రీడల్లో రాష్ట్రం వెనకబడి ఉందని, ఈ నేపథ్యంలో పే అండ్ ప్లే నిర్ణయం వల్ల పేద క్రీడాకారులు క్రీడలకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.



క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించి ఉచిత శిక్షణ ఇవ్వాల్సిన ప్రభుత్వం ఆట స్థలాలను ప్రైవేటు వ్యక్తుల లీజుకు ఇవ్వడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు నిధులు కేటాయించి క్రీడలను అభివద్ధి చేయాలని, పే టు ప్లే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.నాగేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు పి.కష్ణ, సెంట్రల్ సిటీ కార్యదర్శి నిజాముద్దీన్, అధ్యక్షులు శివ, స్పోర్ట్స్ కమిటీ నాయకులు పీరు శివ, ఎస్కే రసూల్, ఆర్ సాయి పాల్గొన్నారు.



20న శ్రీరామ్ సిటీ మారథాన్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగర ప్రజలకు చక్కటి ఆరోగ్యంతో పాటు, నడక పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో విజయవాడ రన్నర్స్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన 'శ్రీరామ్‌సిటీ మారథాన్' నిర్వహించనున్నట్లు విజయవాడ రన్నర్స్ వ్యవస్థాపకులు మణిదీపక్, కృష్ణతేజ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని ఓ హోటల్‌లో గురువారం రన్‌కు సంబంధించిన టీషర్టు, మెడల్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారథాన్ రన్‌లో 5కె రన్, 10కె రన్, 21కె విభాగాలుగా జరుగుతుందని తెలిపారు. రన్‌ను ఉదయం ఐదు గంటలకు 'డి' అడ్రస్ మాల్ వద్ద ప్రారంభించనున్నట్లు తెలిపారు. రన్‌లో పాల్గొనే వారికి టి షర్టు, గూడీ బ్యాగ్, బిబ్ టైమింగ్ చిప్ విత్ లైవ్ ట్రాకింగ్, ఇ సర్టిఫికెట్, రేస్ డే పిక్చర్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఈనెల 19న డి అడ్రస్ మాల్ నందు రన్ కిట్‌ను తీసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 9848 986 259 ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారథాన్ సభ్యులు రమేష్‌బాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



యోగా పోటీల్లో సత్యప్రసాద్ ప్రతిభ

ప్రజాశక్తి-వన్‌టౌన్: నగరంలోని పొట్టిశ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థి రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో ప్రథమ స్థానాన్ని సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే. లక్ష్మీనారాయణ తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో విశాఖ యోగా స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన 47వ ఏపీ రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో తమ కళాశాల విద్యార్థి పీ. సత్యప్రసాద్‌రాజు హాజరై పోటీల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన తమ విద్యార్థి జనవరిలో పుణేలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ రాజును, అతన్ని తీర్చిదిద్దిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జాన్సన్‌ను కళాశాల కార్యదర్శి పీ. లక్ష్మణస్వామి అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతాంజలిశాస్త్రి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

20న ఉరుసు మహోత్సవాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ ప్రకాశం బ్యారేజి వద్ద ఉన్న హజరత్ అలీ హుస్సేన్ షా ఖాదరీ మహాత్ముల వారి ఉరుసు మహోత్సవాలు ఈ నెల 20న ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మిని కమిటీ సభ్యులు కలిసి ఉరుసు ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సందాని, సయ్యద్ అజ్ గర్, అంజుమాన్ ఇస్లామీ అధ్యక్షులు ఖాజా మొహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి షేక్ నాగూర్, అంజాద్ హుస్సేన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.


ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఖాజా

54వ డివిజన్‌లో ఎంఎల్‌ఎ పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్

పశ్చిమ నియోజకవర్గం 54వ డివిజన్‌లోని 186వ సచివాలయం పరిధిలో గురువారం గడపగడపకు మన ప్రభ్యుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఆయా ప్రాంతాలలో పర్యటించి గడపగడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్య లక్ష్మి, 54వ డివిజన్ కార్పొరేటర్ అర్షద్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.



మయోపియాపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

మయోపియా ఒక తీవ్రమైన సమస్యని ఎల్విపిఇఎల్ చిన్నపిల్లల నేత్ర వైద్య నిపుణురాలు, పిడియాట్రిక్ ఆప్తమాలజిస్ట్ కృష్ణప్రియ అన్నారు. గురువారం ఎల్వీ ప్రసాద్ నేత్రవైత విజ్ఞాన సంస్థ వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో బాలల దినోత్సవం సందర్భంగా బాలల నేత్ర సంరక్షణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మయోపియోతో పోరాటానికి ఎల్విపిఇ ఐ ప్రత్యేక పిల్లల నేత్ర సంరక్షణ మయోపియా కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలను నవంబర్ 14 నుంచి 20వ తారీకు వరకు నిర్వహిస్తుందన్నారు. పోషకాహార లోపం, మితిమీరిన హోంవర్క్, సూర్యకాంతిలో పిల్లలు ఆడకపోవటం, మయోపియా వారసత్వం ఈ వ్యాధికి కారణాలన్నారు. డాక్టర్ నీరజ్ కుమార్ మాట్లాడుతూ నెలలు నిండకుండ జన్మించిన శిశువులకు కంటిలో బ్లీడింగ్ జరిగే అవకాశం ఉంటుందని. నెల లోపులోనే పరీక్షలు నిర్వహించాలని ఏమైన లోపాలు ఉంటే సరిదిద్ద వచ్చునని తెలిపారు.





గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి : రాజేష్

ప్రజాశక్తి-వన్‌టౌన్: గర్భిణులు, బాలింతలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు పోషకాహారం తీసుకోవాలని 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ తెలిపారు. 51వ డివిజన్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక వేడుకల్లో కార్పొరేటర్ రాజేష్ పాల్గొని గురువారం డివిజన్ పరిధిలో గల అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు సీమంతం కార్యక్రమం జరిపించారు. అనంతరం వైఎస్ఆర్ పోషక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

సర్వీసు క్యాంపు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జాగ్వర్ ల్యాండ్ రోవర్ వార్షిక హాలిడే సర్వీస్ క్యాంపును ప్రారంభించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ సూరి ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ కస్టమర్ల కోసం ఈనెల 19వ తేదీ వరకు అన్ని అణుకృత రిటైలర్స్ వద్ద సర్వీస్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో కస్టమర్లు సమగ్ర వాహన తనిఖీ , బ్రాండెడ్ వస్తువులు, యాక్సెసరీస్, వాల్యూ యాడెడ్ సేవలపై ఎక్స్‌క్లూజివ్ ఆఫర్లను అందిస్తున్నామని తెలిపారు. సర్వీసు క్యాంపులో వెహికల్ హెల్త్ చెకప్, బ్రేక్, వైపర్ చెకప్, టైరు, ఫ్లూయిడ్ లెవల్ చెకప్‌ను అందిస్తుందన్నారు. సర్వీసు క్యాంపు ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ఉంటుందన్నారు.

19 నుండి జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు

ప్రజాశక్తి-విజయవాడ: 'మల్లెతీగ' సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యాన ఈనెల 19, 20 తేదీల్లో జాతీయ సాంస్కతిక ఉత్సవాలు జరుగుతాయని ఉత్సవాల కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ, ఇస్కా రాజేష్ బాబు, చొప్పా రాఘవేంద్రశేఖర్, యేమినేని వెంకటరమణ, వల్లూరు ప్రసాద్ కుమార్ వెల్లడించారు. విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జరిగే ఈ ఉత్సవాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన తెలుగు కవులు, రచయితలు, కళాకారులు పాల్గొంటారని తెలిపారు. గురువారం నగరంలోని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ ఉత్సవాల్లో సాహిత్యంలో వస్తున్న మార్పులు, రచయితల సాహిత్య శిక్షణా తరగతులు, కథ, కవిత, గజల్ ప్రక్రియలపై చర్చా కార్యక్రమాలు, మధుర గీతాలాపనలు, ఆయా రంగాల్లో సేవ చేసిన కళాకారులకు, రచయితలకు సన్మానాలు, కవి సమ్మేళనాలు, కొత్త పుస్తకావిష్కరణలు, కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ప్రారంభోత్సవ సభకు రాష్ట్ర పభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణారెడ్డి, పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, గజల్ శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. 20న జరిగే ముగింపు సభలో ప్రసిద్ధ ప్రజా వాగ్గేయకారులు, ఎంఎల్‌సి వెంకన్న, రాష్ట్ర తెలుగు, సంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ నందమూరి లక్ష్మీ పార్వతి, రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ చీఫ్ కమిషనర్ ఆర్.మహబూబ్ బాషా, రాష్ట్ర అధికార బాషా సంఘం అధ్యక్షులు పి.విజయ్ బాబు తదితరులు పాల్గొంటారని వివరించారు.


బ్రోచర్ ఆవిష్కరణలో కలిమిశ్రీ, రాజేష్, చొప్పా, యేమినేని, వల్లూరు